## మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు



మంత్రి శ్రీనివాస్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

మక్తల్,అక్టోబర్ 24: మక్తల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింహాగౌడ్, బీఆర్ఎస్ నాయకులు సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో బీఆర్ఎస్‌నాయకులు బిల్డర్ తాయప్ప, బండారి ఆనంద్, అశోక్‌గౌడ్, చెన్నయ్యగౌడ్ తదితరులు ఉన్నారు.

## జిల్లాకు చేరిన కేంద్రసాయుధ బలగాలు

- కలెక్టర్ శ్రీహర్ష, ఎస్పీ యోగేశ్‌గౌతం



అధికారులకు వసతి ఏర్పాట్లపై సూచనలిస్తున్న కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, అక్టోబర్ 24: వచ్చేనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జిల్లాకు రెండు ప్లాటూన్ల కేంద్ర సాయుధ బలగాలు వచ్చినట్లు కలెక్టర్ శ్రీహర్ష, ఎస్పీ యోగేశ్ గౌతం తెలిపారు. మంగళవారం వారు పట్టణంలోని శ్రీదత్త బీఈడీ కళాశాలను సందర్శించారు. కళాశాలలో కేంద్ర బలగాలకు కావాల్సిన వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రబలగాలు మక్తల్, నారాయణపేట నియోజకవర్గాల్లో చెక్‌పోస్టుల వద్ద బందోబస్తు, సమస్యాత్మక గ్రామాల్లో ఎన్నికల సమయంలో జిల్లా పోలీసులతో కలిసి విధులు నిర్వర్తిస్తారని తెలిపారు.

## విద్యార్థులు, పోలీసులకు వ్యాసరచన పోటీలు

నారాయణపేట, అక్టోబర్ 24: పోలీసుల అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఈనెల 26వ తేదీన విద్యార్థులు, పోలీసులకు వివిధ అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ యోగేశ్ గౌతం మంగళవారం ప్రకటనలో తెలిపారు. 8వ తరగతి నుంచి ఇంటర్‌విద్యార్థులకు ప్రభావవంతమైన పోలీసింగ్ కోసం సాంకేతికతను ఉపయోగించడం అనే అంశంపై, డిగ్రీ ఆపై విద్యార్హత ఉన్నవారికి సోషల్ మీడియా దుర్వినియోగాన్ని ఎదుర్కోవడం, అరికట్టడంలో పోలీసుల పాత్ర అనే అంశాలపై పోటీలు ఉంటాయన్నారు. పీసీ నుంచి ఏఎస్సై స్థాయి అధికారులకు పోలీసులకు పని ఒక్కింత సమతుల్యత అనే అంశంపై, ఎస్సై నుంచి ఆపై అధికారులకు సమాజంలో లింగ సమానత్వాన్ని కాపాడడంలో పోలీసుల పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు ఉంటాయన్నారు. విద్యార్థులు తమ పేరు, విద్యార్హత, పోలీసులు పీసీ నెంబర్, పేరు, పీఎస్, జిల్లా పేరు, వ్యాసాన్ని పేపరుపై వ్రాసి https:// forms.gle/XFzUKnmcbCC4YW4Y9 లింక్‌లో పంపించాలని పేర్కొన్నారు.

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న పూర్వ విద్యార్థులు

మక్తల్‌టౌన్, అక్టోబర్ 24: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన1982-84 బ్యాచ్ ఇంటర్ విద్యార్థులు మంగళవారం పడమటి ఆంజనేయస్వామి ఆలయం వద్ద 80మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరిన్ని సేవాకార్యక్రమాలుచేస్తామన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రాజుల ఆశిరెడ్డి, అశోక్ గౌడ్, చీరాల సత్యనారాయణలు జయానంద్, వెంట్రాములు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల్లో ప్రత్యేక పూజలు

- శమీ వృక్షానికి పూజలు, రావణ దహనాలు
- దసరా శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

నారాయణపేట టౌన్, అక్టోబర్ 24: పట్టణ ప్రజలు సోమ, మంగళవారం దసరా ఉత్సవాలను ఘనం గా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా భవానీ మాత, కాళికామాత ఆలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం ఊరేగింపుగా వెళ్లి శమీ వృక్షానికి పూజలు చేసి ఒకరి కొకరు జమ్మి పత్రం ఇచ్చుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



జాజాపూర్ లో హోమం నిర్వహిస్తున్న దృశ్యం

### పేట మండలంలో..

నారాయణపేటరూరల్,అక్టోబర్24: పేట మండలం లోని జాజాపూర్, సింగారం, అప్పక్‌పల్లి, బైరంకొండ, కోటకొండ, కొల్లంపల్లి, జిలాల్‌పూర్ తదితర గ్రామాల్లో దసరా వేడుకలు మంగళవారం ఘనంగా జరుపు కొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ఆలయాల్లోప్రత్యేక పూజలు చేశారు. జాజాపూర్ గ్రామంలోని ఆర్యసమాజంలో హోమం నిర్వహించి, ధ్వజ రోహణ చేశారు. అలాగే ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పాఠశాల మైదా నంలో జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం రావణ దహనం చేశారు. అనంతరం ఒకరికొకరు జమ్మిఆకు ఇచ్చిపుచ్చుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

అలాగే 9 రోజులుగా పూజ లందుకొన్న దుర్గామాత విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసి నిమ్మజనం చేశారు.

### మరికల్‌లో..

మరికల్ , అక్టోబర్ 24: మండల ప్రజలు సోమవారం దసరా పండుగను ఘనంగా జరుపుకొన్నారు. మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యే క పూజలు నిర్వహించిన అనంతరం దసరా కట్టదగ్గర కాషాయ జెండా అవిష్కరించారు. అక్కడినుంచి ర్యాలీగా జమ్మి చెట్టువద్దకు చేరుకున్నారు. సర్పంచ్ గోవర్ధన్ దంపతులు జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. అ నంతరం ఒకరికొకరు జమ్మిపత్రాన్ని ఇచ్చుకొని పండు గా శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. రాత్రి మండల కేం ద్రంలోని మార్కెట్ యార్డులో యువక మండలి ఆధ్వర్యంలో పటాకులు కాలుస్తూ రావణాసుర దహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బజరంగ్‌దళ్, విశ్వహిందూపరిషత్, ఆర్ఎస్ఎస్ నాయకులు, మహి ళలు, యువకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



పేట పట్టణంలో శమీ వృక్షానికి పూజలు చేస్తున్న మహిళలు

### కోస్గిలో ..

కోస్గి, అక్టోబర్ 24 : కోస్గి పట్టణంతో పాటు వివిధ గ్రామాల్లో విజయదశమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు ఊరేగింపుగా రామ్‌లీలా మైదనానికి చేరుకొని హిందూవాహిని ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యవక్తలు ప్రసం గించారు. అనంతరం రావణ దహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఒక్కరికొకరు జమ్మి పత్రం ఇచ్చుకొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



మరికల్‌లో శమీ వృక్షానికి పూజలు నిర్వహిస్తున్న దంపతులు





కోస్గిలో రావణ దహన కార్యక్రమాన్ని తిలకిస్తున్న పట్టణ ప్రజలు

# బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

మరికల్ , అక్టోబర్ 24: నారాయణ పేట నియోజకవర్గం అభివృద్ధికోసం మరోసారి బీఆర్ఎస్ అభ్యరి, ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డికి పట్టం కట్టాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతయ్య, కార్యదర్శి కృష్ణారెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం మండల పరిధిలోని అప్పంపల్లి,తీలేరు గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నర్సింహారెడ్డి, అంజిల్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, రాజరెడ్డి, తీలేరు మాజీ సర్పంచ్ ఎలుక సవరన్న, ఖధర్ తదితరులు పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాల అమలు కోసం..

ధన్వాడ, అక్టోబర్ 24: బీఆర్ఎస్ ప్రభుత్వం చెపట్టిన ప్రజా సంక్షేమ పథకాల అమలు కోసం మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు సురేందర్ రెడ్డి కోరారు. సోమవారం మందిపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. కార్యాక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంకట్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, నర్సింలు, గోవిందు, చంద్రశేఖర్, రాజరెడ్డి,భవన్న, ఇస్మాయిల్, వెంకటయ్య, దండురాములు, నర్సింహారెడ్డి, మోహన్‌రెడ్డి, బాల్‌రెడ్డి, జగన్‌నాథ్‌రెడ్డి ,కాశప్ప పాల్గొన్నారు.

### దామరగిద్ద మండలంలో...

దామరగిద్ద, అక్టోబర్ 24: మండంలోని బాపన్‌పల్లి, కంసాన్‌పల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాపన్‌పల్లి మాజీ సర్పంచ్ తిప్పన్నమాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో నిధులు కేటాహించిదన్నారు. మన గ్రామ అభివృద్ధి కోసం నిధులు అందించిన ఎమ్మెల్యే ఎస్ఆర్.రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మరో అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి శేఖర్, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

### పేట మండలంలో..

నారాయణపేటరూరల్, అక్టోబర్ 24: పేట మండలంలోని మోకహనుమాన్‌తండాలో పేట బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి తిరుగు తూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలను వివరించి మళ్లీ పేట ఎమ్మెల్యేగా బరిలో నిలిచిన ఎస్.రాజేందర్‌రెడ్డికి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు వేపూరి రాములు, రవీందర్‌గౌడ్,రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు కోట్ల జగన్మోహన్‌రెడ్డి,మైనార్టీ మండల అధ్యక్షుడు అలీశేర్, యూత్ అధ్యక్షుడు మోహన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

కోయిలకొండ, అక్టోబర్ 24: మండలంలో ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి చేసిన అభివృద్ధి చూసి ఓట్లు వేసి ఆశీర్వదించాలని నారాయపేట బీఆర్ఎస్ సమన్వయ కర్త ఎస్.రవీందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండంలోని బూర్గుపల్లిలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం చేశారు. మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరిగిందని మండల వాసిగా రాజేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మోదిపూర్ రవి,శ్రీనివాస్‌రెడ్డి,రామకృష్ణ.మదుసూదన్‌రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.



మరికల్ మండలంలో ప్రచారం చేస్తున్న నాయకులు



కోయిల కొండ మండలంలో ప్రచారం చేస్తున్న నాయకులు



పేట మండలంలో ప్రచారం చేస్తున్న నాయకులు